# మాదిరెడ్డి సులోచన

# దేవుడిచ్చిన వరాలు



# దేముడిచ్చిన వరాలు

మాదిరెడ్డి సులోచన

నవోదయ పబ్లిషర్స్
కారల్‌మార్క్స్ రోడ్డు
విజయవాడ - 2

**DEMUDICHINA VARAALU** (Novel)
Madireddi Sulochana

© Madireddy Ramakrishna Reddy, USA

October, 2006

*Published by :*
Navodaya Publishers
Karl Marx Road
Vijayawada - 520 002
Phone : (0866) 2573500

*Laser Type Setting :*
**Sri Sri Printers**
Vijayawada - 520 002
Phone : (0866) 2571359

*Printed at :*
**Nagendra Press**
Suryaraopet, Vijayawada - 520 002

*Price :*
Paperback : Rs. 80/-
Hard Bound : Rs. 130/-

ఈ పుస్తకం పై వచ్చే రాయల్టీ
**కరుణశ్రీ సేవాసమితి**
(హైదరాబాద్) వారికి చేరుతుంది.

# మా మనవి

తిరిగి యిన్నేళ్ళకు మాదిరెడ్డి సులోచన నవలలు మీ ముందుకు వచ్చాయి. దాదాపు నలభై యేళ్ళ క్రితం అచ్చుమైన తెలంగాణా వాతావరణం, పొందికైన మానవ సంబంధాలు చిత్రిస్తూ ఆమె నవలలు రాశారు. వాసిలోనూ, రాసిలోనూ కూడా సులోచన రచనలు ఎన్నతగినవే. ఆమె అకాలమరణం పాలు కాకుండా వుంటే, మరెన్ని మంచి నవలలు రాసి వుండేవారోననేది ఊహకు మాత్రమే మిగిల్చి వెళ్ళిపోయారు.

ఇప్పుడు, అంటే నూతన సహస్రాబ్ది తొలిదశకంలో ఆమె నవలల్ని చదువుతున్నపుడు కొన్ని కొన్ని సందర్భాలు పాఠకులకు అసహజంగా వున్న భావన కలిగే అవకాశం వుంది. ఎందుకంటే గడచిన నలభై సంవత్సరాలలో ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ఆనాటి రూపాయికి, నేటి రూపాయికి పొంతన లేదు. కొన్ని వూళ్ళపేర్లు, కొన్ని మాటలు అర్థాలు సైతం మారిపోయాయి. వేషధారణ మారింది. దూరాలు తగ్గిపోయాయి. భూగోళం గుప్పెట్లో వొదిగిపోయింది. ఆనాడు వంద రూపాయలంటే చాలా పెద్ద మొత్తం. నేడు అది చిల్లరడబ్బు. కనుక ఇలాంటివి మాదిరెడ్డి నవలలో తారసపడినప్పుడు విజ్ఞులైన మా పాఠకులు కాలంతో అన్వయించుకుని అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాము. ఆచార వ్యవహారాలలో, మాటతీరులో ఎన్నో మార్పులు వచ్చాయి. గత పదిహేను యిరవై సంవత్సరాలలో యీ మార్పు అత్యంత వేగంగా జరిగింది.

ప్రేమ, ద్వేషం, స్వార్థం లాంటి అంశాలు సాహిత్యానికి ఎప్పుడూ ముడి సరుకే. అందుకే మాదిరెడ్డి సులోచన కాల్పనిక సాహిత్యంలో ఈ మౌలిక అంశాలు నేటికీ నూతనంగానే వుంటాయి. మా సంస్థ 50వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన తరుణంలో జీవిత విలువలను ప్రోది చేసిన మాదిరెడ్డి నవలలను పునర్ముద్రించడం మాకెంతో ఆనందంగా వుంది. వీటిని-- తెలుగు పాఠకులు సొంతం చేసుకుని, చదివి ఆనందిస్తారని మా ఆకాంక్ష.

విజయవాడ　　　　　　　　　　నవోదయ పబ్లిషర్స్

1.10.2006

# దేవుడిచ్చిన వరాలు

వైశాఖ మాసపుటెండలు నిప్పులు చెరుగుతున్నాయి. దొడ్డవారని పేరుగాంచిన కోటయ్యగారి లోగిలిముందు పదేళ్ళ కుర్రవాడు బాటసారులకు, కావల్సిన వారికి కంచుచెంబుతో నీళ్ళు పోస్తున్నాడు. ఎండనపడి వెళ్ళేవారు మంచితీర్థాన్నే అమృతములా సేవిస్తున్నారు

"ఒరేయ్ అప్పిగా! పిల్లలు యింకా రాలేదేంట్రా?'' కోటయ్య ఇల్లాలు చిట్టెమ్మ గుమ్మములో నుండి తొంగిచూసింది.

"వస్తూనే ఉంటారమ్మా. అడుగో వేణుబాబు'' సందు మలుపు తిరిగిన పన్నెండేళ్ళ అబ్బాయిని చూపాడు.

"వేణు ఒక్కడే వస్తున్నాడేంరా? సూరి, మధు యేరి?''

"నాకేం తెలుసమ్మా?'' అప్పిగాడు తిరిగి తన పనిలో లీనమయ్యాడు. వగరుస్తూ వేణు రానే వచ్చాడు. అతని శరీరము చెమటలు క్రక్కుతోంది.

"అమ్మా..... అమ్మా! నేను పాసయ్యాను. క్లాసులో ఫస్టు......'' ఇనుమడించిన ఉత్సాహంతో చెప్పాడు. చేతిలోని ప్రోగ్రెస్‌కార్డు తల్లి ముందుంచాడు.

"గొప్ప పని చేశావులే. ఈ కాగితము నేనేం చేసుకోనురా? నాకంత పాటి చదువు వస్తే బాగానే వుండును. అన్నా, తమ్ముడు యేరి?'' చిట్టెమ్మ మాటలకు చిన్నబుచ్చుకున్నాడు వేణు.

"వాళ్ళు స్నేహితులతో మాట్లాడుతూ మెల్లగా వస్తున్నారమ్మా.''

"వెర్రి పిల్లలు, ఎండలో ఏం మాటలు! నువ్వు వచ్చేవాడవు పిల్చుకు రావద్దూ?''

"పిలిచానమ్మా! 'కావాలంటే నువ్వు పో' అన్నారు.

"అమ్మో! నీ సంగతి తెలియదూ?'' సాగదీసింది. ఇంతలో సూరి, మధు రానేవచ్చారు.

"పాసయ్యావా సూరుడూ!'' అత్యంత ఆప్యాయంగా పెద్దకొడుకును అక్కున చేర్చుకుంది చిట్టెమ్మ. సూరి గర్వముగా తలాడించాడు. అంతలో బయట నుండి హుస్సురంటూ కోటయ్య వచ్చాడు.

"నాన్నా! నేను పాసయ్యాను'' మధువెళ్ళి తండ్రిని కౌగిలించుకున్నాడు.

"నువ్వు కాక మరెవరు పాసవుతారురా!'' ప్రేమతో కొడుకు వీపు నిమిరాడు కోటయ్య.

"అబ్బో ఏమిటో ఆ ధీమా! సూరుడే ఊరుమీద తిరుగుతాడని అనేవారు.''

ప్రయివేటు పెట్టకుంటే నీ కొడుకు ప్రతాపం తెలిసేది! చూడు నా కొడుకు వంక! బంగారుకొండ.'' మధు నుదుట ముద్దుపెట్టుకున్నాడు కోటయ్య. వారి సంభాషణ సహజంగా సాగుతున్నా, మరో చిన్నారి హృదయముపై సమ్మెటపోట్లు పడ్డాయి. సూరి అమ్మకొడుకు, మధు నాన్నకొడుకు. తనెవరి కొడుకు? వేణు చిన్నారి మనసులో ఈ ప్రశ్న తలెత్తింది. కాని జవాబు యెవరివద్ద లభిస్తుందో తెలియదు.

"అన్నాయి! నేను పాసయ్యాను'' ప్రేమలత పరుగెత్తుకు వచ్చింది.

వేణు చెల్లెలి చేతిని ఆప్యాయంగా నొక్కి, ప్రోగ్రెసు రిపోర్టు అందుకున్నాడు.

"చాలా బాగావచ్చాయే మార్కులు'' అభినందించాడు.

"మరే అన్నయ్యా! వాళ్ళ చంద్ర ఫేలయింది.'' నిజంగా చిన్న పిల్లల మనసు పువ్వువంటిదే కాని స్వార్ధపూరితమైనది కూడాను. చిన్నపిల్లకేం తెలుసు. ఇతరుల అపజయాన్ని అపహాస్యము చెయ్యరాదని. అందరిలో చిన్నదయిన ప్రేమలతను తల్లి, తరువాత తండ్రి యెత్తుకుని ముద్దు పెట్టుకున్నారు. ఆ దృశ్యము చూస్తుంటే వేణు హృదయము గిలగిలలాడింది. అందరిలో తనేదో ఒంటరి అయినట్టు అనుభూతి చెందాడు.

"రండి. భోజనాలకు ఆలస్యమయిపోయింది" చిట్టెమ్మ పిలిచింది. అందరూ వెళ్ళి కూర్చున్నారు. మిగిలిన ముగ్గురు పిల్లలూ ఉత్సాహంగా కబుర్లు చెబుతున్నారు. వేణు మాత్రము మౌనంగా అన్నము కలుపుతున్నాడు. అతని హృదయములో సమ్మెటపోట్లు పడుతున్నట్లు బాధ రేగింది. "నువ్వు పాసయ్యావా?" అని తండ్రి ఒక్కమాట అడగడేం?

"పిల్లలకు సెలవు లిచ్చారు, లలితను కూడా అత్తవారింటి నుండి పిలిపించండి. సరదాగా ఒక నెల రోజులు కలిసి వుంటారు" ప్రస్తావించింది చిట్టెమ్మ.

"మంచిది. రేపు పాలేరును, సూరిని పంపుతాను" అన్నాడు కోటయ్య.

"మరిచిపోయాను. సూరికిష్టమని బూడిద గుమ్మడికాయ వడియాలు వేయించాను" ఉట్టిమీద పళ్ళెం దింపి వడియాలు తెచ్చింది.

"నాన్నగారూ! నాకు బియ్యపుపిండి అప్పడాలు చాలా ఇష్టం. అమ్మ యెప్పుడూ అన్న కిష్టమైనవే చేస్తుంది" మధు ఫిర్యాదు.

"ఏమే! రాత్రికి బియ్యపుపిండి అప్పడాలు చేయాలి తెల్సిందా? ప్రేమలూ! నీకేం గావాలిరా తల్లీ?" కూతుర్ని అడిగాడు.

"మరి నాకేమో పాయసము కావాలి." ముద్దుగా చెప్పింది ప్రేమ. వేణు ఉడుక్కున్నాడు. పాసయిన రోజు అందరికీ అన్నీ కావాలి. తనకెందుకు వద్దు? తల్లి దండ్రులముందు తన కోర్కె వెల్లడించడానికి సంకోచపడలేదు.

"అమ్మా! నాకు వడలు కావాలి" తల్లి వంక చూశాడు.

"నీ కోర్కె ఏమిటని ఎవరడిగాడోయ్! త్వరగా తిని అప్పిగాడిని పొలము దగ్గరకు పంపు" కసురుకున్నాడు కోటయ్య. వేణు ముఖము చిన్నబోయింది. ఇక ముద్ద కలపబుద్ధి కాలేదు. మజ్జిగ వంచుకుని, గబగబా ముద్దలు నోట కుక్కుకుని లేచాడు. అంతవరకు కళ్ళలో ఆగిన నీరు జారిపడింది. చెయ్యి కడిగి కళ్ళు తుడుచుకుని బయటకు వచ్చాడు. అప్పిగాడు నిర్విచారంగా ఏదో పాట గొణుగుతున్నాడు. వాడిని పంపి తను కూర్చున్నాడు నీళ్ళ బిందెల ముందు.

నల్లగొండ జిల్లాలో చెప్పుకోతగిన భూస్వాములలో ఒకడు కోటయ్య. కాపిరాల గుట్ట, లతీఫ్ సాయెబు గుట్టల మధ్య ఉన్న జిల్లాలోని భూమి అంత సారవంతమైనది కాదు. పేరుకు కోటయ్యకు వంద ఎకరాల పొలముంది. కొంత గడ్డికి వదిలాడు. మరికొంత పొలము సజ్జలూ, జొన్నలూ, వేరుశనగ కాయలూ వేస్తాడు. కొన్నిసార్లు విత్తనాలు వెళ్ళటము గగనమవుతుంది. మరికొన్ని సార్లు పది బస్తాలు పండుతాయి. అతని ఆదాయమంతా పది ఎకరాల వరి పొలము మీదనే రెండు బావులున్నాయి. వరి పొలము మాత్రము అతని శ్రమను ఎప్పుడూ వృధాకానియ్యదు. ధనరాసులు కూడటం లేదు, అటు పైసాకు కటకటలాడి పోవటమూ లేదు.

కోటయ్యకు అయిదుగురు సంతానం. మొదటమ్మాయి లలిత. తల్లి దండ్రుల పసిమిని పంచుకుని పుట్టింది. రెండవ వాడు సూర్యనారాయణ. అతనూ అంతే. వారిరువురి అందాలను చూసి బంధువులూ, స్నేహితులూ చిట్టెమ్మ, కోటయ్యల అదృష్టాన్ని పొగిడేవారు. అలాంటి సమయాలలో భార్యా భర్తలు గర్వంగా నవ్వుకునేవారు. అటువంటి సమయంలోనే వేణు పుట్టాడు. వేణుకు ఎవరిపోలిక వచ్చిందోగాని, రంగు మాత్రము నలుపు. ఇద్దరు పిల్లల్లా కాక సన్నగా, పీలగా పుట్టాడు. తమకేదో అవమానమైనట్టూ, తమ స్వర్గములో ఎవరో రాక్షసులు ప్రవేశించినట్టూ బాధపడ్డారా దంపతులు. అయితే అది సహజమని అనుకోరాదు. ప్రపంచంలో ఎంత మంది నల్లని బిడ్డల్ని కనలేదు? కాకిపిల్ల కాకికి ముద్దన్నట్లు తమ బిడ్డలను ప్రేమించారు. కాని కోటయ్య దంపతుల సంకుచిత స్వభావమే అనుకోండి. వారిలోవున్న సౌందర్య లాలసే అనుకోండి, తమ రక్తం పంచుకుపుట్టిన నల్లబిడ్డ వేణును ప్రేమగా, అభిమానంగా చూడలేకపోయారు. పాలు త్రాగటము మరిచిన దగ్గర నుండి చిట్టెమ్మ పెళ్ళికి వెళ్ళినా, పేరంటమునకు వెళ్ళినా కుర్రవాడిని అత్తగారి వద్దనే వదలి వెళ్ళేది. "కోడలు నలుపైతే గోత్రమల్లా నలు"పను సామెతను గుర్తుంచుకొని, కోటయ్య తల్లి పసిమి ఛాయలోగల కోడలిని తెచ్చింది. అయినా వేణు నలుపు ఎలా పుణికి పుచ్చుకున్నాడో అర్థం కాదు. ఆ తరువాత పుట్టిన మధు, ప్రేమలు మాత్రం మంచి రంగును కల్గివున్నారు. అయిదుగురు బిడ్డల్లో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=935**

* * *

**Read other books of Madireddy Sulochana @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=281**